# Hanuman Jayanthi Pooja Vidhanam In Telugu

### Hanuman Jayanthi Pooja Vidhanam In Telugu

### Hanuman Jayanthi Significance Mantra

***యత్ర యత్ర రఘునాథకీర్తనం - తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్***

***భాష్పవారి పరిపూర్ణలోచనం - మారుతిం నమత రాక్షసాంతకామ్***

"యెక్కడెక్కడ శ్రీరామ సంకీర్తన జరుగునో, అక్కడక్కడ మారుతి ఆనందబాష్పములునిండిన కళ్ళతో, చేతులు తలపై జోడించి నాట్యం చేస్తూ ఉండును"శ్రీ ఆంజనేయస్వామి వారి జన్మదినం చైత్ర శుక్ల పూర్ణిమ రోజున జరిగింది. ఈ రోజున హనుమద్భక్తులు రోజంతా ఉపవాసముండి, హనుమన్ చాలిసా పఠనం, రామనామ జపం చేస్తారు.

### Hanuman Jayanthi Pooja Importance

ఆంజనేయ స్వామికి పూజచేయవలసిన ప్రత్యేక దినములు - శనివారం, మంగళవారం ఇంకా గురువారం. పురాణకధ ప్రకారం, ఒక సారి శని ఆంజనేయస్వామిని తన ప్రభావంతో వశపరచుకోవాలని ప్రయత్నించగా, స్వామి అతడిని తలక్రిందలుగా పట్టి, యెగరవేయసాగాడు. శని తన అపరాధాన్ని మన్నించమని వేడగా, స్వామి తనను, తన భక్తులను యెప్పుడూ పీడించనని శని మాట ఇచ్చిన తర్వాత వదిలిపెడతాడు. అందుకే యెడున్నర యేళ్ళ శని దోషం ఉన్నవారు శనివారం ఆంజనేయ ఉపాశన చేస్తే వారికి మంచి కలిగి, శని దోషం తగ్గుతుంది. ఇతరులు మంగళ, గురు, శని వారాలలో ఏ రోజైనా స్వామికి పూజ చేసుకొనవచ్చు.

### Flowers Offered To Hanuman (స్వామికి ప్రీతి పాత్రమైన పువ్వులు)

**తమలపాకుల దండ:**

ఒక కధ ప్రకారం, అశోక వనంలో ఉన్న సీతమ్మవారికి, హనుమంతుడు రాములవారి సందేశము చెప్పినప్పుడు, అమ్మవారు ఆనందంతో హనుమంతునికి తమలపాకుల దండ వేసారట, దగ్గరలో పువ్వులు కనిపించక! అందుకే స్వామికి తమలపాకుల దండ అంటే ప్రీతి అని చెప్తారు.

**మల్లెలు:**

గురువారాలు స్వామికి మల్లెలతో పూజ చెయ్యడం చాల శ్రేష్టం.

**పారిజాతాలు:**

స్వామికి పరిమళభరితమైన పువ్వులంటే చాల ప్రీతి. అందుకే పారిజాతంపూలతో పూజ చేస్తారు.

**తులసి:**

తులసి రాములవారికి ప్రీతిపాత్రమైనది, అందుకే హనుమంతునికికూడా ఇష్టమైనది

**కలువలు:**

కలువ పువ్వులు కూడా శ్రీరాములవారికి యెంతో ఇష్టమైన పూలు. భరతుని ఉన్న ఒక్క కోవెల ఇరింజలకుడ, కేరళలో అతనికి కలువ పూల మాల వెయ్యడం సాంప్రదాయం. శ్రీరాములవారికి హనుమంతుడంటే భరతుడు మీద ఉన్నంత వాత్సల్యం ఉండడం చేత, హనుమత్ స్వామికి కూడా కలువ మాల వేస్తారు.

**Panchamukha Hanuman: (పంచముఖ హనుమాన్:)**

శ్రీ విష్ణుమూర్తి అంశలలో ఉద్భవించిన రూపాలతో స్వామి పంచముఖ హనుమంతుడుగా వెలిసాడు. ఈ పంచముఖముల వివరం ఇలా చెప్పబడింది.

తూర్పుముఖముగా హనుమంతుడు: పాపాలను హరించి, చిత్త సుద్ధిని కలుగ చేస్తాడు.

దక్షిణముఖంగా కరాళ ఉగ్ర నరసింహ స్వామి: శతృభయాన్ని పోగొట్టి, విజయాన్ని కలుగజేస్తాడు.

పడమర ముఖంగా మహావీరగరుడ స్వామి,దుష్ట ప్రభావలను పోగొట్టి,శరీరానికి కలిగే విష ప్రభావలనుండి రక్షిస్తాడు.

ఉత్తరముఖముగా లక్ష్మీవరాహమూర్తి గ్రహ చెడు ప్రభావాలను తప్పించి, అష్టైశ్వర్యాలు కలుగజేస్తాడు.

ఊర్ధ్వంగా ఉండే హయగ్రీవస్వామి జ్ఞానాన్ని , జయాన్ని, మంచి జీవనసహచరిని, బిడ్డలను ప్రసాదిస్తాడు.

After finishing Hanuman jayanthi mantra perform Pasupu ganapathi Pooja, Now we can start Hanuman jayanthi Pooja (Shodashopacharam).

# Hanuman Shodashopacharam

## Hanuman Jayanthi Pooja Vidhanam

**హనుమాన్ జయంతి పూజా విధానము**

**ధ్యానమ్:**

మహా దేవ నమస్తుభ్యం,
సర్వకామార్థ సిద్ధయే|
ప్రసాదా త్తవ నిర్విఘ్నం,
భవతా దిద మర్చనమ్ ||
ధ్యానం సమర్పయామి.

**ఆవాహనమ్** :

పరమేశ దయాసింధో |
భవసమ్తాప వారక ||
స్వాగతం తే మహా దేవ |
ఇహాగచ్ఛ ప్రియంకర||
ఆవాహనం సమర్పయామి.

**ఆసనమ్** :

మణిస్థగిత మాసనమ్ |
కల్పితం తే మహాదేవ
అధిరోహ స్థిరో భవ ||
ఆసనం స్మర్పయామి.

**పాద్యమ్** :

పాద ప్రక్షాళనాయ తే |
భక్త్యార్పితం మహాదేవ,

కృపయా ప్రతి గృహ్యతామ్ ||
పాదయో: పాద్యం సమర్పయామి.

**అర్ఘ్యమ్** :

సర్వతీర్థాంబు దీయతే |
అర్ఘ్య రూపేణ ద్దేవేశ|
స్వీకురుష్వ కృపాకర||
అర్ఘ్యం సమర్పయామి.

**ఆచమనమ్** :

గంగాది సర్వతీర్థే భ్యో
భక్త్యా సంపాదితం పయ: |
పూర్వ మాచమనం కృత్వా విశుద్ధో భవ పావన
ఆచమనీయం సమర్పయామి.

**మధుపర్కమ్**

దధ్నా మధు చ సంయుజ్య,
అనీతం ప్రీతి దాయకమ్ |
మధుపర్కం గృహాణేదం,
దేవ సర్వ శుభంకర ||
మధుపర్కం సమర్పయామి.

**పంచామృత స్నానమ్**

మధ్వాజ్య దధి సంయుక్తం,
శర్కరా క్షీర సంయుతమ్ |
పంచామృతం సమానీతం,

నారికేళాంబు స్నాయతామ్ ||

పంచాంమృత స్నానం సమర్పయామి

**శుద్ధోదక స్నానమ్**

గంగాది సర్వ తీర్థే భ్య |

స్సమానీతం శుభం జలమ్ |

స్నానార్థం తవ సద్భక్త్యా;

స్నాతు మర్హసి పావన||

శుద్ధోదక స్నానం సమర్పయామి

**వస్త్రమ్**

వస్త్రద్వయం దశాయుక్తం,

స్వర్ణతంతు వినిర్మితమ్ ||

అచ్ఛాదనాయ తే దత్తం,

దేవ దేవ ప్రగృహ్యతామ్ ||

వస్త్రయుగ్మం సమర్పయామి

**ఉపవీతమ్:**

త్రివృతం వేదపారస్య

దీక్షాగంభ ప్రసూచకమ్ |

యజ్ఞసూత్రం గృహాణేదం ,

వృద్ధికృత్తేజ ఆయుషు ||

యజ్ఞో పవీతం సమర్పయామి

**సింధూరమ్** :

సింధూరం ధాతు నిష్పన్నం,

రక్తం శోభా వివర్ధకమ్ |

గృహ్యతాం దేవదేవేశ,

గ్రహారిష్ట నివారకమ్ ||

సింధూర లేపనం సమర్పయామి.

**గంధమ్** :

చందనం సీతలం దివ్యం,

పాటిరేణ సుగంధితమ్ ||

విలేపనాయ తే దత్తం,

దేవ తాప నివాకరమ్ ||

దివ్యశ్రీ చందనం సమర్పయామి.

**అక్షతలు** :

గంధస్యోపరి దేవేశ|

అలంకారార్థ మర్పితా.

శాలీయా నక్షతాన్ దివ్యాన్ |

స్వికురుష్య సురోత్తమ,

గంధస్యోపరి అలంకరణార్థం,

హరిద్రాక్షతా సమర్పయామి.

**పుష్పమ్** :

కుందమందార పద్మాని,

చంపకా శోక మాలతీ|

సువర్ణాని చ పుష్పాణి,

ప్రదత్తాని ప్రగృహ్యతామ్ ||

పుష్పం సమర్పయామి.

**దూపం:**

వనస్పత్యుద్భవం దివ్యం
నానా గంధైస్సు సంయుతమ్|
దాస్యామి గుగ్గులం ధూపం
భక్త్యా తే ప్రతి గృహ్యతామ్ ||
ధూప మా ఘ్రాపయామి.

**దీపమ్** :

వర్తి త్రయాత్మకం దీపం |
ఘృతం పూరణం స్వలంకృతమ్|
వహ్నినా యోజితం దేవ |
దీయతే జ్ఞాన నాశకమ్ |
దీపం దర్శయామి.

**నైవేద్యమ్** :

కదళీ నారికేళాది
ఫల యజ్మధురం శుచి |
చతుర్విధాన్న సంయుక్తం
నైవేద్యం దేవ భుజ్యతామ్ ||
నైవేద్యం సమర్పయామి.

**శుద్ధాచమనియమ్** :

పాణీ పాదౌ చప్రక్షాళ్య
సుస్థితాయ శుభాయ తే |
ఉత్తరాచమనం దేత్తం |
స్వీకురుష్వాఘ నాశన |

**తాంబూలమ్ :**

నాగవల్లీ దళోపేతా
ముక్తా చూర్ణ సమన్వితా
కర్పూర వీటికా దేవ
దీయతే చర్వనం కురు ||
తాంబూలం సమర్పయామి.

**నీరాజనమ్ :**

తిమిర నాశనము
నీరాజనం గృహాణేదం|
కర్పూర జ్యోతి సంయుతమ్ |
ఆనంద మహాదేవ |
అజ్ఞాన తిమి రావహామ్ ||
నీరాజనం సమర్పయామి.

**పూజా విధానము సంపూర్ణం.**

After finishing Hanuman jayanthi Pooja (Shodashopacharam) we can continue with Hanuman AshtottraShataNamavali (**శ్రీ హనుమాన్ అష్టోత్తరశతనామావళి**).